# APTRT / DSC–2026

## ముఖ్యమైనప్రశ్నలు – సమాధానాలు (FAQs)

**1. APTRT / DSC–2026 అంటే ఏమిటి?**

**సమాధానం:**ఆంధ్రప్రదేశ్‌లోవివిధఉపాధ్యాయపోస్టుల భర్తీ కోసం నిర్వహించే Teacher Recruitment Test ను APTRT–2026 లేదా DSC–2026 అంటారు. ఈ నియామకాలు సంబంధిత Government Orders, Notifications ప్రకారం జరుగుతాయి.

**2. DSC–2026 కు ఎక్కడ దరఖాస్తు చేయాలి?**

**సమాధానం:**అభ్యర్థులు https://tet2dsc.apcfss.in వెబ్‌సైట్ద్వారా Online లో దరఖాస్తు చేసుకోవాలి.

**3. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఎప్పుడు?**

**సమాధానం:** Online దరఖాస్తులు 11.11.2026 నుంచి 30.11.2026 వరకు స్వీకరిస్తారు.

**4. దరఖాస్తు ఫీజు ఎంత? ఒకటికంటేఎక్కువపోస్టులకుదరఖాస్తుచేయవచ్చా?**

**సమాధానం:**ప్రతి పోస్టుకు ₹1,000 ఫీజు చెల్లించాలి. అభ్యర్థులు తమ విద్యార్హతలను బట్టి ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు లేదా వేర్వేరు Managements కు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, దరఖాస్తు చేసుకునే ప్రతి పోస్టుకు విడిగా ₹1,000 ఫీజు చెల్లించాలి.

**5. దరఖాస్తును Final Submit చేసిన తర్వాత మార్చుకోవచ్చా?**

**సమాధానం:**ఫీజుచెల్లించేముందుఎన్నిసార్లైనా వివరాలు మార్చుకోవచ్చు. ఫీజు చెల్లించిన తర్వాత 30.11.2026 లోపు ఒక్కసారి మాత్రమే Edit చేసుకోవచ్చు. Merit List విడుదలైనతర్వాత 7 రోజుల్లోఇప్పటికేఎంచుకున్న Post/Management Preferences క్రమాన్నిఒక్కసారిమార్చుకునే అవకాశం ఉంటుంది. ఇతర వివరాలను మార్చడానికి అవకాశం ఉండదు.

**6. DSC–2026 కు వయోపరిమితి ఎంత?**

**సమాధానం:** 01.07.2026 నాటికికనీసం 18 సంవత్సరాలునిండిఉండాలి; సాధారణగరిష్ఠవయస్సు 44 సంవత్సరాలు.

**7. రిజర్వేషన్వర్గాలఅభ్యర్థులకుగరిష్ఠవయస్సుఎంత?**

**సమాధానం:** OC – 44 సంవత్సరాలు; SC/ST/BC/EWS – 49 సంవత్సరాలు; PwBD – 54 సంవత్సరాలు.

Ex-Servicemen కు Notification ప్రకారంవయోసడలింపుఉంటుంది -గరిష్ఠపరిమితి 61 సంవత్సరాలు.

**8. DSC–2026 కోసం ఏ Syllabus చదవాలి?**

**సమాధానం:**సంబంధితపోస్టు, సబ్జెక్టుకుఅధికారిక DSC వెబ్‌సైట్‌లో ఉంచిన 2024–2025 విద్యా సంవత్సరపు Syllabus ను అనుసరించాలి.

**9. Hindi పోస్టులకు ఏ పాఠ్యపుస్తకాలు చదవాలి?**

**సమాధానం:** 6 నుంచి 10వ తరగతివరకు Hindi Second Language పాఠ్యపుస్తకాలతో పాటు Syllabus లో పేర్కొన్న Lahar–1, Lahar–2, Lahar–3, Sugandh–1, Sugandh–2 వంటి Supplementary, Non-Detailed పుస్తకాలు చదవాలి.

**10. DSC–2026 కింద SA (సోషల్ స్టడీస్) / TGT (సోషల్ స్టడీస్) పోస్టులకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఏ సోషల్ స్టడీస్ పాఠ్యపుస్తకాలను చదవాలి?**

**సమాధానం:** SA (సోషల్ స్టడీస్) / TGT (సోషల్ స్టడీస్) పోస్టులకు సిద్ధమయ్యే అభ్యర్థులు 2024–25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలను చదవాలి. అభ్యర్థులు సూచించిన సిలబస్‌ను జాగ్రత్తగా పరిశీలించి, అందులోని అంశాలు పాఠశాల స్థాయి లేదా ఇంటర్మీడియట్ స్థాయి పాఠ్యపుస్తకాలలో ఏ తరగతి లేదా ఏ సబ్జెక్టులో ఉన్నాయో గుర్తించాలి. సిలబస్‌లో పేర్కొన్న కొన్ని అంశాలు ఈ పాఠ్యపుస్తకాలలో లేనట్లయితే, అభ్యర్థులు గతంలో ప్రచురించిన పాఠ్యపుస్తకాలతో సహా ఇతర సంబంధిత సమాచార వనరులను కూడా పరిశీలించవచ్చు.

**గమనిక:** ఈ మార్గదర్శకాలు SA (సోషల్ స్టడీస్) / TGT (సోషల్ స్టడీస్) పోస్టులకు మాత్రమే పరిమితం కాకుండా, DSC–2026 కింద ఉన్న అన్ని పోస్టులు మరియు కేటగిరీలకు వర్తిస్తాయి.

**11. విద్యా, వృత్తిపరమైన అర్హతలు ఏ తేదీ నాటికి ఉండాలి?**

**సమాధానం:** Detailed Notification విడుదలైన(05.11.2026)నాటికిఅవసరమైనఅన్ని విద్యా, వృత్తిపరమైనఅర్హతలు ఉండాలి. ఆ తర్వాత పొందిన అర్హతలను పరిగణనలోకి తీసుకోరు.

**12. విద్యార్హతకు సంబంధించిన చివరి పరీక్ష ఫలితాలు ఇంకా విడుదల కాకపోతే దరఖాస్తు చేసుకోవచ్చా?**

**సమాధానం:**లేదు. 05.11.2026 నాటికే అవసరమైన అర్హతలు కలిగి ఉండాలి. పరీక్ష రాయడం లేదా ఫలితాల కోసం వేచి ఉండడం మాత్రమే సరిపోదు.

**13. Distance Education, Open University డిగ్రీలు చెల్లుతాయా?**

**సమాధానం:**అవును. సంబంధిత University/Institution కు గుర్తింపు ఉండాలి. అవసరమైన చోట UGC, AICTE లేదా Distance Education Bureau వంటి అధికార సంస్థల గుర్తింపు కూడా ఉండాలి.

**14. DSC–2026లో ఏయే పోస్టులకు TET అర్హత తప్పనిసరి?**

**సమాధానం:**నిర్దేశించిన School Assistant, SGT, TGT పోస్టులకు TET అవసరం. Principal, PGT, Physical Director, PET, School Assistant (Physical Education) పోస్టులకు TET అవసరం లేదు.

**15. TRT/DSC, TET మార్కులకు ఎంత Weightage ఉంటుంది?**

**సమాధానం:** TET Weightage వర్తించేపోస్టులకు TRT/DSC మార్కులు 80%, APTET/CTET మార్కులు 20% పరిగణిస్తారు.

**16. APTET/CTET లో కనీస ఉత్తీర్ణత మార్కులు ఎంత?**

**సమాధానం:**మొత్తం 150 మార్కులకు OC/EWS – 90; BC – 75; SC/ST/PwBD/Ex-Servicemen – 60 మార్కులు అవసరం.

**17. CTET ఉత్తీర్ణులు DSC–2026 కుదరఖాస్తుచేయవచ్చా?**

**సమాధానం:**అవును. CTET ఉత్తీర్ణులైన అభ్యర్థులు సంబంధిత పోస్టుకు అవసరమైన కనీస మార్కులు, Language మరియు TET Paper అర్హతలు కలిగి ఉంటే DSC–2026కు దరఖాస్తు చేసుకోవచ్చు.

**18. 2017కు ముందు Combined TET ఉత్తీర్ణులు SA (Languages), SA (Social Studies) పోస్టులకు అర్హులా?**

**సమాధానం:**APTET–2017కు ముందు SA (Languages) అభ్యర్థులకు SA (Mathematics & Science) లేదా SA (Social Studies) సంబంధించిన TET Paperతో కలిపి పరీక్ష నిర్వహించేవారు. APTET–2017 నుంచి SA (Languages) పోస్టులకు ప్రత్యేక TET Papers ప్రవేశపెట్టారు.కాబట్టి, 2017కు ముందు నిర్వహించిన Combined TET Paperలో ఉత్తీర్ణత సాధించినప్పటికీ, SA

(Languages) పోస్టులకు అర్హత పొందాలంటే APTET–2017 నుంచి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సంబంధిత Language TET Paperలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించి ఉండాలి.కాబట్టి, **APTET–2017 నుంచి నిర్వహించిన సంబంధిత Language TET పరీక్షలో సాధించిన మార్కులను మాత్రమే ఆయా Language పోస్టుల ఎంపికకు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.**

**19. TRT/DSC-2026పరీక్షలోకనీస Qualifying Marks ఎంత?**

**సమాధానం:** OC/EWS – 40%; BC-A, BC-B, BC-C, BC-D, BC-E – 35%; SC Groups I, II, III, ST, PwBD – 30%.
(Ex-Servicemen, Meritorious Sports Persons కు వారి Communal Category ప్రకారం Qualifying Percentage వర్తిస్తుంది).

**20. కనీస Qualifying Marks వస్తే ఉద్యోగం ఖాయమా?**

**సమాధానం:**కాదు. కనీస మార్కులు వస్తే Selection కు పరిగణించే అర్హత మాత్రమే లభిస్తుంది. తుదిఎంపిక Merit, post preference, Vacancies, Reservation, Roster Points, ఇతర అర్హతలపై ఆధారపడి ఉంటుంది.

**21. DSC–2026 పరీక్ష ఎలా నిర్వహిస్తారు?**

**సమాధానం:** Computer Based Test (CBT) విధానంలో పరీక్ష నిర్వహిస్తారు. ఒకటి కంటే ఎక్కువ Shifts లో పరీక్ష జరిగితే నిర్ణయించిన Normalization విధానం వర్తిస్తుంది.

**22. Hall Tickets, పరీక్షల తేదీలు ఏమిటి?**

**సమాధానం:** Schedule ప్రకారం Online Mock Test – 05.12.2026 నుంచి; Hall Tickets Download – 14.12.2026 నుంచి; పరీక్షలు – 20.12.2026 నుంచి 13.01.2027 వరకు. తాజా వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ చూడాలి.

**23. Special Education లో ఏ పోస్టులు ఉన్నాయి?**

**సమాధానం:** School Assistant (Special Education) – 150 పోస్టులు; Secondary Grade Teacher (Special Education) – 200 పోస్టులు. మొత్తం 350 ఖాళీలు ఉన్నాయి.

**24. D.Ed. (Special Education) ఉన్నవారు Regular SGT పోస్టులకుదరఖాస్తుచేయవచ్చా?**

**సమాధానం:**అవును. గుర్తింపు పొందిన D.Ed. (Special Education) ఉన్నవారు సంబంధిత Medium లో Regular TET Paper-IA ఉత్తీర్ణులైతే సాధారణ పాఠశాలల్లో Regular SGT పోస్టులకు దరఖాస్తు చేయవచ్చు.

**25. B.Ed. (Special Education) ఉన్నవారు Regular SA పోస్టులకుదరఖాస్తుచేయవచ్చా?**

**సమాధానం:**అవును. గుర్తింపు పొందిన B.Ed. (Special Education) ఉన్నవారు సంబంధిత Subject, Medium లో Regular TET Paper-IIA ఉత్తీర్ణులైతే సాధారణ పాఠశాలల్లో Regular School Assistant పోస్టులకు దరఖాస్తు చేయవచ్చు.

**26. గతంలో పనిచేసిన అనుభవం ఆధారంగా ప్రత్యేక విద్యా పోస్టులకు సర్వీస్ వెయిటేజీ పొందడానికి ఎవరు అర్హులు?**

గతంలో ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులుగా (Special Educators) / IERPలుగా / IEDSS సిబ్బందిగా పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులు ప్రత్యేక విద్యా పోస్టులకు సర్వీస్ వెయిటేజీని పొందుతారు. ఈ సర్వీస్ వెయిటేజీ సాధారణ పాఠశాలల్లోని ప్రత్యేక విద్యా పోస్టులకు మాత్రమే వర్తిస్తుంది.

**27. Special Education పోస్టులకు Service Weightage ఎవరికి వర్తిస్తుంది?**

**సమాధానం:** IERTs, IEDSS Scheme లో పనిచేసేవారు, TTD సంస్థల్లో Contract Resource Teachers (CRTs), సమగ్ర శిక్ష )Samagra Shiksha), ప్రభుత్వ నిర్వహణలోని సంస్థలతో పనిచేసే NGOs లో Special Educators, KGBV/KGBV Special Schools లో Special Education Teachers కు Service Weightage వర్తిస్తుంది.

**28. English Language Proficiency Test అన్ని పోస్టులకు తప్పనిసరా?**

**సమాధానం:**కాదు. G.O.Ms.No.50, తేదీ 04.11.2026 ప్రకారం Principal, PGT Non-Language, TGT Non-Language పోస్టులకు తప్పనిసరి. PGT Language, TGT Language, TGT Special Education for Special Schools, Physical Director, PET పోస్టులకు వర్తించదు.

**29. Principal పోస్టుకు Experience Certificate అవసరమా?**

**సమాధానం:**అవును. DSC–2026 Notification లో పేర్కొన్న అర్హతల ప్రకారం సంబంధిత అధికారి జారీ చేసిన Experience Certificate తప్పనిసరిగా ఉండాలి; దాన్ని సమర్పించాలి.

**30. Sports Quota ద్వారా దరఖాస్తు చేసే విధానం ఏమిటి?**

**సమాధానం:** Sports Quota అభ్యర్థులు https://sports.ap.gov.in లేదా SAAP సూచించిన ఇతర Digital Platform లో Register అయి Sports Person Identification Number (SPID) పొందాలి. దరఖాస్తులో SPID నమోదు చేయాలి.

**31. Certificates ఎప్పుడు Upload చేయాలి? Originals ఎప్పుడు చూపాలి?**

**సమాధానం:** Online దరఖాస్తుసమయంలోనేఅన్నిఅర్హత Certificates Upload చేయాలి. ఆ సమయంలో చేయలేకపోతేMerit List విడుదలైన 7 రోజుల్లో Individual Login ద్వారా Upload చేయాలి. Certificate Verification సమయంలో Originals చూపాలి. Originals చూపకపోతే అనర్హులవుతారు.

**32. DSC–2026 కు సంబంధించి Local Status ను నిర్ణయించడానికి ఏ ప్రభుత్వ ఉత్తర్వులు వర్తిస్తాయి?**

DSC–2026లో Local Cadreలోని పోస్టులకు నియామకాల కోసం అభ్యర్థుల Local Status మరియు Local Candidatureను G.O.Ms.No.45, సాధారణ పరిపాలన శాఖ, తేదీ 20.04.2026 మరియు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (Organisation of Local Cadres and Regulation of Direct Recruitment) ఉత్తర్వులు, 2025 ప్రకారం నిర్ణయిస్తారు.

**33. DSC–2026లో Local మరియు Non-Local అభ్యర్థులకు కేటాయించిన ఖాళీల శాతం ఎంత?**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (Organisation of Local Cadres and Regulation of Direct Recruitment) ఉత్తర్వులు, 2025లోని పేరా 8 ప్రకారం, 95% ఖాళీలను Local Candidatesకు కేటాయిస్తారు. మిగిలిన 5% ఖాళీలు Unreserved ఖాళీలుగా ఉంటాయి. ఈ ఖాళీలకు Local మరియు Non-Local అభ్యర్థులు మెరిట్ ఆధారంగా పోటీపడవచ్చు.

**34. DSC–2026లో అభ్యర్థి Local Status ను ఏ విధంగా నిర్ణయిస్తారు?**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (Organisation of Local Cadres and Regulation of Direct Recruitment) ఉత్తర్వులు, 2025లో నిర్దేశించిన Local Area ప్రమాణాల ప్రకారం, అభ్యర్థి 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదివిన వివరాల ఆధారంగా వారి Local Status ను నిర్ణయిస్తారు.

**35. ఒకేపోస్టుకు Local, Non-Local రెండింటిలోనూదరఖాస్తుచేయవచ్చా?**

**సమాధానం:**లేదు. గత DSC నియామకాలలో ఉన్న విధానం ప్రకారం ఒకే పోస్టుకు అర్హతను బట్టి Local లేదా Non-Local లో ఏదో ఒక Status తోనే దరఖాస్తు చేయాలి. సరైన Local Status వివరాలు ఇవ్వాలి; Certificate Verification లోఆధారాలుచూపాలి.

**36. ఒక అభ్యర్థి SGT, SA, TGT, PGT వంటి వేర్వేరు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే, ఒక పోస్టుకు Local Categoryలో, మరో పోస్టుకు Non-Local Categoryలో దరఖాస్తు చేసుకోవచ్చా?**

**సమాధానం:**అవును. ఒకే రకమైన పోస్టుకు Local మరియు Non-Local Categoryలలో ఒకేసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేదు. అయితే, SGT, SA, TGT, PGT వంటి వేర్వేరు పోస్టులకు దరఖాస్తు చేసుకునేటప్పుడు, ఒక పోస్టుకు Local Categoryలో, మరో పోస్టుకు Non-Local Categoryలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**37. Local/Non-Local దరఖాస్తు విధానం DSC–2026 లో కొత్తగా పెట్టారా?**

**సమాధానం:**లేదు. అర్హతను బట్టి Local లేదా Non-Local గా దరఖాస్తు చేసే విధానం గత DSC నియామకాలలో కూడా ఉంది. ఇది కొత్త నిబంధన కాదు.

**38. Online Portal లో Non-Local అభ్యర్థులకు Vacancies ఎలా కనిపిస్తాయి?**

**సమాధానం:** 5% Unreserved/Open Quota లోని OC Vacancies అర్హులైన Non-Local అభ్యర్థులందరికీ కనిపిస్తాయి. అదే Quota లో SC, ST, BC వంటి Category Vacancies ఆయా వర్గాలకు చెందిన అర్హులైన Non-Local అభ్యర్థులకు మాత్రమే కనిపిస్తాయి.

**39. Non-Local అభ్యర్థికి ఒక జిల్లా లేదా Category Vacancy ఎందుకు కనిపించదు?**

**సమాధానం:**సంబంధిత Local Cadre లో 5% Unreserved/Open Quota కింద ఆ Category కి Vacancy లేకపోతే Portal లో కనిపించదు. Vacancies ను అందుబాటులో ఉన్న ఖాళీలు, Roster ప్రకారం చూపిస్తారు. కనిపించకపోవడం అంటే Non-Local అవకాశాలు రద్దయ్యాయని కాదు.

**40. ఒకటికంటేఎక్కువపోస్టులకుదరఖాస్తుపడవచ్చా?**

**సమాధానం:**అవును. కోరుకున్న అన్ని పోస్టులను ఒకే Application లో ఎంచుకోవాలి. ప్రతి అదనపు పోస్టుకు నిర్ణయించిన ఫీజు విడిగా చెల్లించాలి.

**41. జిల్లాలవారీగా Vacancies సంఖ్య ఎందుకు వేర్వేరుగా ఉంటుంది?**

**సమాధానం:**సంబంధితజిల్లాలు, Managements, Recruitment Units లో నిజంగా ఉన్న ఖాళీలు, అవసరాలను బట్టి Vacancies సంఖ్య నిర్ణయిస్తారు.

**42. కొన్ని జిల్లాల్లో తక్కువ Vacancies లేదా అసలు Vacancies ఎందుకు లేవు?**

**సమాధానం:** ఆ జిల్లాలోమంజూరైనఖాళీపోస్టులు, అవసరం, Local Cadre, Post Category, Management ఆధారంగా Vacancies ఉంటాయి. జిల్లాలపునర్వ్యవస్థీకరణతర్వాతకొత్త Local Cadre నిర్మాణంప్రకారంలెక్కించడంవల్లకొన్నిజిల్లాల్లోతక్కువలేదా**అసలు ఖాళీలు (Vacancies) లేకపోవచ్చు**.

**43. Professional Courseలో చేరిన తర్వాత లేదా కోర్సు పూర్తయిన తర్వాతSSC (10వ తరగతి), Intermediateలేదా Graduationలో అదనపు విద్యార్హతలు పొందినట్లయితే, వాటిని AP DSC–2026కు పరిగణిస్తారా?**

**సమాధానం:**అభ్యర్థులు సంబంధిత **Professional Course**లో చేరడానికి ముందే అవసరమైన **SSC (10**వ తరగతి), **Intermediate** లేదా **Graduation** విద్యార్హతలను పొంది ఉండాలి. **Professional Course**లో చదువుతున్న సమయంలో లేదా కోర్సు పూర్తయిన తర్వాత పొందిన అదనపు విద్యార్హతలను **AP DSC–2026** అర్హత కోసం పరిగణించరు.

**44. DSC–2026 గురించిఅధికారికసమాచారంఎక్కడ పొందాలి?**

**సమాధానం:** https://tet2dsc.apcfss.in అధికారికవెబ్‌సైట్‌నుమాత్రమేచూడాలి. Notifications, Information Bulletins, Vacancy Details, User Manuals, Updates, Selection సమాచారం, ఇతరఅధికారికప్రకటనలుఅక్కడఅందుబాటులోఉంటాయి.

**ఎం. వెంకట కృష్ణారెడ్డి**

కన్వీనర్, ఏపీ డీఎస్సీ–2026

ఆంధ్రప్రదేశ్